క్లుప్తంగా

ఎంపీకి సన్మానం



ఎంపీ వద్దిరాజును సన్మానిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: ఇటీవల ఎంపీగా రెండో సారి ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నాయకులు శనివారం ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీను, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్.జానీ పాషా,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, పెరబోయిన తిరుపతిరావు, నాయకులు ముత్యాల కోటేశ్వరరావు, మందుల ఉపేందర్, జీవన్ రెడ్డి, వెంకట కృష్ణ, మురళి పాల్గొన్నారు.

ఆలయాల్లో ఎంపీ పూజలు

ఖమ్మంమయూరిసెంటర్: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మి దంపతులు శనివారం సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈమేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశాక కోదాడ మండలం ఎర్రవరంలో స్వయంభూ శ్రీబాల ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కూడా పూజలు నిర్వహించి ఆలయాభివృద్ధికి రూ.52 వేల విరాళం అందజేశారు. ఎంపీ వెంట ఆకుల గాంధీ, ఆకుతోట ఆదినారాయణ, నానబాల హరీష్, గోపాల్, చంద్రశేఖర్, చెన్నయ్య, నరేష్ ఉన్నారు.

భట్టిని కలిసిన నాయకులు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎండి.అబ్దుల్ హకీం తదితరులు భట్టికి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంతులు, సుస్వేశ్వరరావు, బాబురావు, జానివియా, ఎండి.రఫీ, రాములు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

కామేపల్లి: కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని రైతులను ఇబ్బంది పెట్టొదని సొసైటీ చైర్మన్ కాట్రాల రోశయ్య కోరారు. శనివారం స్థానిక సొసైటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేయగా చైర్మన్‌తో పాటు మరో డైరెక్టర్ దేవండ్ల యాదగిరి మాత్రమే హాజరు కావడంతో కోరం పూర్తికాక సమావేశం వాయిదా పడింది. ఈ సందర్భంగా చైర్మన్ రోశయ్య మాట్లాడుతూ.. సంఘ పరిధిలోని పంట రుణాలపై వడ్డీ వసూలు చేసి గడువులోపు రెన్యూవల్ చేయకపోవడంతో రైతులకు వడ్డీ రాయితీ రాదని, దీంతో రైతులు ఇబ్బందులకు నష్టపోతారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని డైరెక్టర్లు సమావేశానికి హాజరై తీర్మానాలను ఆమోదించి సహకరించాలన్నారు. ఇదిలా ఉండగా చైర్మన్ రోశయ్యపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే వరకు డైరెక్టర్లు సమావేశాలకు హాజరు కావద్దని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

నగరంలో సినిమాలు

తిరుమల	ప్రేమలు
వినోద	గామీ
సాయిరాం	ఆపరేషన్ వాలంటైన్
ఆదిత్య	సైతాన్
శ్రీనివాస	భీమా
సుందర్	హను-మాన్

\- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	3
వంకాయ	46		20
బెండకాయ	36	పాలకూర	3
పచ్చిమిర్చి	36		20
కాకర	46	చుక్కకూర	3
బీర	44		20
దొండ	24	తోటకూర	2
పొట్లకాయ	40		10
నాటుచిక్కుడు	70	గోంగూర	2
గోరుచిక్కుడు	40		10
క్యాబేజీ	26	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	28		20
ఆలుగడ్డ	24	కొత్తిమీర	1
చామగడ్డ	56		30
క్యారెట్	36	పుదీన	1
క్యాప్సికం	56		20

-ఖమ్మం వ్యవసాయం

కళల్లో రా..రాజు!

- నాటకాల్లో దిట్ట... పద్యాలపై పట్టు
- ఘంటసాల పాటలు మరింత ప్రత్యేకం
- కళాకారుడిగా రాణిస్తున్న మంగాపురం తండా వాసి



మాజీ మంత్రి వెంకటరెడ్డి నుంచి అభినందనలు అందుకుంటూ (ఫైల్)

సండే స్పెషల్

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురం తండాకు చెందిన తేజావత్ రాజు పెద్దగా ఏమీ చదువుకోలేదు. అయితేనే నాటకాల ప్రదర్శన, పాటలు పాడటంతో రాణిస్తున్నాడు. చిన్నప్పటి నుంచి నాటకాలపై ఆసక్తి తో పద్యాలు, పాటలు నేర్చుకున్నాడు. కలలపై మక్కువతో నాటకాల ప్రదర్శనలకు వెళ్లి ఆయన వివిధ పాత్రలు వేసేవాడు. మొదట్లో గ్రామంలో పాటలు పాడే వారు. సభలు, సమావేశాలలో తన ప్రతిభ ప్రదర్శించి ప్రశంసలు పొందాడు. శ్రీకృష్ణ రాయబారం నాటకంలో కృష్ణుడి పాత్రతో మెప్పించడమే కాక హరిశ్చంద్ర, రామాంజనేయ యుద్ధ నాటకాల్లో వివిధ పాత్రలు పోషిస్తూ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో అనేక ప్రదర్శనలు ఇచ్చి అవార్డులు సొంతం చేసుకున్నాడు.

పద్యాలు ఆలపించడంలో దిట్ట..



చదువు లేని కారణంగా అక్షరాలు రాయటం, చదవటం రాజుకు అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. అయినప్పటికీ నాటకాలలోని పద్యాలు ఇట్టే ఆలపిస్తాడు. పద్య ప్రియులను ఆనంద డోలికల్లో ముంచెత్తాడు. రామాంజనేయం, శ్రీకృష్ణరాయబారం రంగస్థల నాటకాల్లో పద్యాలు ఆలపించి మైమరిపిస్తాడు. కేవలం తన స్వరంతోనే అందరి మెప్పు పొందుతుండడం విశేషం.

మక్కువతోనే...

తేజావత్ రాజు ఏమీ చదువుకోకున్నా చిన్నతనం నుంచే సంగీతంపై మక్కువ. గురువు లేకున్నా కఠోర దీక్షతో పాడటాన్ని నేర్చుకున్నాడు. స్వయంగా ఘంటసాల స్వరంతో పాడుతుండేవాడు. తొలుత గ్రామంలో జరిగే కార్యక్రమాలలో తన కళానైపుణ్యం ప్రదర్శించారు. అప్పటి నుంచి గ్రామస్తులు ప్రోత్సహించగా ముందుకు సాగాడు.



నాటక ప్రదర్శనలో శ్రీకృష్ణుడిగా..

ప్రభుత్వం గుర్తించాలి



ఏళ్ల తరబడి తన కళలను ప్రదర్శిస్తున్నా. గతంలో సమాచార శాఖ ద్వారా అనేక ప్రదర్శనలు ఇచ్చా. ప్రజలను చైతన్యం చేసేలా ఇప్పటికీ అవకాశం ఉంటే కళాప్రదర్శనలు ఇస్తా. ప్రస్తుతం వల్లభి వసతి గృహంలో వాచ్‌మేన్‌గా పని చేస్తున్నాను. అధికారులు, పాలకులు నా ప్రతిభను గుర్తించి పింఛన్ ఇప్పించాలి.

– తేజావత్ రాజు, మంగాపురంతండా

క్రీడలతో మానసికోల్లాసం

- ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కల్నల్ నవీన్‌యాదవ్

ఖమ్మం సహకారనగర్: మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని ఎన్‌సీసీ ఖమ్మం కమాండింగ్ ఆఫీసర్, 11వ బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్ తెలిపారు. ఖమ్మంలోని న్యూవిజన్ పాఠశాలలో శనివారం వార్షిక క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నవీన్‌యాదవ్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమేనని చెప్పారు. ప్రతీఒక్కరు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని సూచించారు. అనంతరం న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే.ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులను క్రీడారంగంలోనూ ప్రోత్సహిస్తుండగా, ఈ ఏడాది వెయ్యి మందికిపైగా వివిధ పోటీల్లో సత్తా చాటారని తెలిపారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు అందజేయగా, విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సీహెచ్.కార్తీక్, సీహెచ్.గోపీచంద్, ప్రిన్సిపాల్ ఎం.డీ.ఆబాద్ అలీతో పాటు జే.వీ.మైఖేల్, సీహెచ్.మాధవి, ఎస్.శ్రీలేఖ పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న కల్నల్ నవీన్, పక్కన సీహెచ్‌జీకే ప్రసాద్ తదితరులు

తాగునీరు లేక ఇబ్బంది..



ఖాళీబిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు, బీజేపీ నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: వారం నుంచి తాగునీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్, ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఖమ్మంలోని 26వ డివిజన్ రామాలయం వీధిలో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నీటి ఎద్దడి మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే నీళ్ల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి వెంకటనారాయణ, నాయకులు బండారు శ్రీనివాసరావు, ఆకుల మురళి, కృష్ణ రాజేష్, మీరాబీ, వల్లభనేని పుల్లయ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో స్త్రీల పాత్ర కీలకం



ఖమ్మంమయూరిసెంటర్: మహిళా కార్మికులను, మెప్మా సిబ్బంది సత్కరించిన మేయర్, తదితరులు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక గిరిజన భవనంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ... నేటి సమాజంలో మహిళల ప్రాముఖ్యత, వారు అన్ని రంగాలోల రాణిస్తున్న తీరును వివరించారు. అనంతరం మున్సిపల్ మహిళా కార్మికులను, మెప్మా సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ గుప్తా, జెడ్పీ సూపరింటెండెంట్ శ్రీదేవి, మెప్మా టీఎంసీ సుజాత, ఎన్విరాన్‌మెంట్ ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సహకారనగర్: సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం, వెలకట్టలేనిదని ఏఎస్ఆర్ ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, ప్రముఖ వైద్యులు యాలముడి కావ్యచంద్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పీఆర్‌టీయు ఆధ్వర్యంలో వివిధ రకాల పోటీలను నిర్వహించి విజేతలకు పీఆర్‌టీయూ కార్యాలయంలో బహుమతులు అందించారు. నాయకులు హరిత, జయమ్మ, సునీత, భారతి, ఝాన్సీ, రెహనా, అన్నపూర్ణ, పీఆర్‌టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధు, రంగారావు, యలమద్ది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాటం సాగిస్తున్న పారా లీగల్ వాలంటీర్ కొలిపాక నాగమణి సేవలు ప్రశంసనీయమని బీసీ జేఏసీ ప్రతినిధులు ప్రశంసించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా పారా లీగల్ వాలంటీర్ నాగమణిని బీసీ జేఏసీ, మైత్రి సేవా సమితి ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మైత్రి మహిళ సేవా సమితి ప్రతినిధి కొర్లపాటి అన్నపూర్ణ, కొప్పుల నాగమణి, బీసీ ప్రతినిధులు పాల్వంచ రామారావు, కొమ్మినేని శ్రీనివాసరావు, సుజాత, సాయి తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం సహకారనగర్: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయకుమారి



నేలకొండపల్లి: నాగమణిని సన్మానిస్తున్న సేవా సమితి ప్రతినిధులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కామేపల్లి: పొన్నేకల్ సబ్‌స్టేషన్ బండిపాడు ఫీడర్ పరిధిలోగల బండిపాడు, రాయిగూడెం, రుక్కితండా గ్రామాలకు ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలన్నారు.

ఖమ్మంరూరల్: వేసవి కాలం దృష్ట్యా విద్యుత్ లైన్లలో లోడ్ పెరిగి, సరఫరాకు అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఏదులాపురం సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యుత్ సరఫరా బంద్ ఉంటుందని ఏఈ క్రాంతిసింహ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌క్రాస్ రోడ్డులోని ఇండస్ట్రీయల్ ఫీడర్లు, పెదతండా సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ లైన్, ట్రాన్స్‌ఫార్మర్ మెయింటెనెన్స్ ఉండటంతో సరఫరా బంద్ చేస్తున్నట్లు తెలిపారు. పెదతండా, ఏదులాపురం, గుర్రాలపాడు పంచాయతీ పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా బంద్ ఉంటుందని వినియోగదారులు గమనించాలని తెలిపారు.

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని 33/11 కేవీ గాంధీచౌక్ సబ్ స్టేషన్ పరిధిలోని మోతీనగర్ ఫీడర్‌కు అవసరమైన డీటీఆర్ పనుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ ఆపరేషన్స్ మాళ్విక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వాసవీ గార్డెన్స్ ఏరియా, హర్కారా బావి సెంటర్, మూడు బొమ్మల సెంటర్, వడ్డెర కాలనీ, బోసు బొమ్మ సెంటర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం సహకారనగర్: నగరంలో ఎన్నెస్పీ క్యాంపులోని టీటీసీ సెంటర్ 1985వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు నగరంలోని ఓ హోటల్‌లో శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. ప్రతీ సంవత్సరం సమావేశం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.నాగిరెడ్డి, నెహ్రూ, భారతి, ఆశ్రీఫ్, ఉన్నిసా బేగం, శ్యామ్‌బాబు, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

దోపిడీ వర్గాలను ఓడించడానికి ఐక్యమవ్వాలి



ఖమ్మంరూరల్: మాట్లాడుతున్న రంగారావు

ఖమ్మంరూరల్: రాయల. సుభాష్‌చంద్రబోస్ ఆశయాలను సాధించడానికి కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కేంద్రకమిటీ సహాయకార్యదర్శి పోటు రంగారావు అన్నారు. శనివారం మండలంలోని ఎంవెంకటాయపాలెంలో జరిగిన సుభాష్‌చంద్రబోస్ వర్ధంతిలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో విప్లవ పార్టీల అనైక్యతకు గురైఉన్నాయని, నేడు మతోన్మాదఫాసిస్ట్ దోపిడీ వర్గాలను ఓడించడానికి ఐక్యం కావాలన్నారు. నాయకులు బందెల. వెంకయ్య, గుర్రం అచ్చయ్య, వడ్లెల్లి కృష్ణమూర్తి, మారుతి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తాం

కామేపల్లి : సీపీఐ ప్రజాపంథా నాయకులు రాయల సుభాష్ చంద్రబోస్, రాయల నాగేశ్వరరావుల పోరాట స్ఫూర్తితో మాస్ లైన్ పార్టీతో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని పార్టీ సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎస్‌వి.రాకేష్ అన్నారు. రవన్న, నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు చల్లా రాజు, ప్రణయ్ చరణ్‌తేజ్, ముత్తయ్య, వెంకటేశ్వర్లు, బాబు పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: ఫాసిస్ట్ మతోన్మాద, దోపిడీ వర్గాలను ఓడించాలని, ఇదే సిద్ధాంతంతో రవన్న పని చేశారని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర నాయకులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో విప్లవ పార్టీలు అనైక్యతకు గురై ఉన్నాయని, ఫాసిస్ట్ వర్గాలను ఓడించేందుకు ఏకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ గోపి, ఆవుల వెంకటేశ్వర్లు, పుల్లయ్య, ఆవుల అశోక్, మంగతాయి, గోకినేపల్లి లలిత, ఝాన్సీ, ఆజాద్, చందు, యోగానందం, లక్ష్మి, అశోక్, శ్రీకాంత్, కరుణ్ పాల్గొన్నారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని నాన్నలుగో డివిజన్‌లో రాయల సుభాస్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామయ్య, ప్రగతి శీల మహిళా సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిఎచ్ శిరోమణి, శ్రీనివాసు, నరసింహారావు, రాచబంటి రవి, లక్ష్మినారాయణ, బొమ్మ కంటి రమేష్, శ్రీను, వెంకన్న చంద్రం పాల్గొన్నారు.

అన్నదానం

కామేపల్లి: మండలంలోని కెప్టెన్‌బంజర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఐదు మండలాల క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు కెప్టెన్‌బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఆరెం రవి అన్నదానం ఏర్పాటు చేశారు. టోర్నమెంట్ ముగిసే వరకు క్రీడాకారులకు నిత్యం అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాక టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి రూ.20 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు వెంకట్, రాంబాబు, ఫణికుమార్, లక్ష్మణ్, వెంకీ, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

నేడు సినీ సంగీత విభావరి

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో స్వర మాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యూనిట్ అధ్యక్షుడు ఆదిరాజు పురుషోత్తమరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఘంటసాల వెంకటేశ్వరరావు, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన తెలుగు సినీ గీతాలను గాయకులు ఆలపిస్తారని, కళాకారులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: ఇటీవల పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపుడి వీరేంద్రచౌదరి తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఏ మోక్షిత సాయి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, వివిఎస్ లక్ష్మి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి - త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల బాధ్యులు మురళీకృష్ణ, స్వప్న, ముస్తఫా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

‘మన ఊరు–మన బడి’పై విచారణ చేపట్టాలి

నేలకొండపల్లి: మండలంలోని పైనంపల్లిలో మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు శనివారం జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని పైనంపల్లి ప్రభుత్వ పాఠశాలలో రూ.20 లక్షలతో చేపట్టిన పనులు నాసిరకంగా ఉన్నాయని, ఏడాది లోపు పైపులు పగిలాయని అన్నారు. పనులు మొత్తం నాసిరకంగా చేపట్టారని, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన సదరు కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి వారి నుంచి డబ్బులు రికవరీ చేయాలని కోరారు.



పాఠశాలలో పగిలిన పైపులు, నల్లాలు

వైభవంగా శివపార్వతుల కల్యాణం

కూసుమంచి: మహాశివరాత్రిని పురస్కరించుకుని కూసుమంచిలోని శివాలయంలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మానికి చెందిన బాలికల నృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

మల్లు నందిని పూజలు...

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని శనివారం కూసుమంచి శివాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆమెకు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. ఆలయం తరుపు తీర్థ ప్రసాదాలను, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మండలాధ్యక్షుడు మట్టె గురవయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మండలాధ్యక్షురాలు బాణోత్ వినోద, నాయకులు పాల్గొన్నారు.

పూర్ణాహుతితో ముగింపు..

కామేపల్లి: మండలకేంద్రంలోని శ్రీ బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం పూర్ణాహుతి కార్యక్రమంతో అత్యంత వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, హోమాలు జిరిపించారు. స్వామివారి కల్యాణ విశిష్టతను కాశీవనాశ్రమానికి చెందిన శ్రీ రామానుజ వాసు వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తమండలి అధ్యక్షుడు గొట్టపర్తి శివాజీ, సాయికుమార్, కేసగాని వెంకటేశ్వర్లు, పోరండ్ల నెహ్రూ, శ్రీనివాసచారీ, రమేష్, శివకృష్ణ, నరసింహా, చైతన్య, రఘుకుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కూసుమంచి: శివాలయంలో కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు



కామేపల్లి: హోమం నిర్వహిస్తున్న దంపతులు



ఖమ్మంగాంధీచౌక్: అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మల్లు నందిని

గుంటు మల్లేశ్వర ఆలయంలో అన్నదానం..

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రం బాలగంగాధర్ తిలక్, మాడిశెట్టి మదన్ మోహన్ పుచ్చకాయల వీరభద్రం, శ్రీనివాస రెడ్డి, శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, దొబ్బల సౌజన్య, బుల్లెట్ బాబు, వడ్డే నారాయణ, దేవేందర్, బాణాల లక్ష్మణ్ తదితరులతో పాటు ఆలయ కార్యనిర్వహణాధికారి చుండూరి రామకోటేశ్వరరావు, అర్చకులు దాములూరి వీరభద్రరావు, దాములూరి కృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.